

కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు..

## ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం

- కొత్త మండలం కొత్తపల్లిగోరిని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా
- గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

4 లో..




# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 08-12-2025 పేజీలు : 10

చలో ఓసి వరంగల్ సింహ గర్జన

## బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ

ఓసి జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి



నర్సంపేట డిసెంబర్ 7(ప్రజా జ్యోతిః

నర్సంపేట పట్టణ రెడ్డి శుభకార్య ప్రాంగణం కార్యాలయంలో 7 డిసెంబర్ 2025 ఆదివారం రోజున ఓసి సింహ గర్జన సభ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి కంది గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఓ సీ జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పాల్గొని చలో వరంగల్ ఓసి సింహ గర్జన బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ రెడ్డి వైశ్య బ్రాహ్మణ మార్వాడి కమ్మ వెలుమా కులస్తుల ఓసి ల బీద బడుగు వర్గాల ప్రజలకి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రాష్ట్రస్థాయి ఓసి ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండాలి విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలి .

మిగతా 9లో...




## నామమాత్రంగా ఏకగ్రీవాలు..

వరంగల్ డిసెంబర్ 7 : గ్రామ పంచాయతీల్లో సర్పంచులను, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ప్రోత్సాహక నిధిని అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా ప్రజల స్పందన అంతంత మాత్రంగానే ఉంది. గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలను ఇవ్వలేదు. దీంతో ఈసారి ఏకగ్రీవాలను పట్టించుకోవడం లేదు. జిల్లాలో కేవలం మూడు పంచాయతీల్లో మాత్రమే సర్పంచు, వార్డుసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో మూడు పంచాయతీల్లో సర్పంచులను, వివిధ గ్రామ పంచాయతీల్లో 586 మంది వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలో 316 పంచాయతీలు ఉండగా ఆయా పంచాయతీల్లోని 316 సర్పంచ్, 2,940 వార్డుసభ్యుల పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. పార్టీల ప్రాతిపదికన ఎన్నికలు జరుగకున్నా అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతుదారులను సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా గెలిపించుకోవాలని భావిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో తమ పట్టును నిరూపించుకునేందుకు పంచాయతీ ఎన్నికలను వేదికగా మలుచుకుంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రధానంగా పోటీపడుతుండగా బీజేపీ కూడా గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. గ్రామాల్లో వ్యక్తిగత పలుకుబడి ఉన్నవారు, ఆర్థికంగా స్థోమత ఉన్నవారు సర్పంచ్‌లుగా నామినేషన్ వేశారు. ఆయా గ్రామాల్లో తమ పట్టునిలుపుకునేందుకు వీరు ఎంత డబ్బు అయినా ఖర్చుపెట్టేందుకు సిద్ధపడుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీల్లో, మండల కేంద్రాల్లో ఉన్న పంచాయతీల్లో రాజకీయంగా చైతన్యవంతంగా ఉన్న పంచాయతీల్లో ఈ వాతావరణం ఎక్కువగా కనిపిస్తున్నది. ఓటుకు 500 నుంచి రెండు వేల రూపాయల వరకు ఖర్చుపెట్టేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. ఆయా పంచాయతీల్లో ఉన్న ఓట్లను పార్టీల వారీగా, కులాలవారీగా విభజిస్తున్నారు. ఏ వర్గానికి ఎవరి ద్వారా డబ్బులు అందించాలి, ఎవరి నేత ృత్వంలో ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహించాలి అన్నది నిర?యించుకుని బాధ్యతలు అప్పగించారు. కుల, యువజన సంఘాల వారితో సమావేశాలు నిర్వహిస్తూ విందులను ఏర్పాటుచేస్తూ డబ్బు పంచే బాధ్యతను అప్పగించేందుకు పథకాలు రూపొందించుకున్నారు.

మేడారం జాతర బందోబస్త్‌కు వచ్చే సిబ్బందికి

## తగిన వసతులు కల్పించాలి

### ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మహా జాతర సందరరేగా బందోబస్తు కోసం వచ్చేటు వంటి అధికారులు,సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ పోలీస్ అధికారులను ఆదేశించారు.

7 లో..



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం

# అందజేసిన బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి) :** నర్సంపేటలో ఈనెల 5న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, బీసీ జేఏసి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపుకై ప్రధాని వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకు వెళ్లాలని, పార్లమెంటులో బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్షలను గౌరవించి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఆనాటి కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రస్తుత టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన చేశారని కానీ రిజర్వేషన్లు పెంచకుండానే స్థానిక సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా ఇకముందు జరిగే జెడ్పిటిసి, యంపిటిసి, కౌన్సిలర్ల స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని కావున అదే తరహాలో అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష బృందాన్ని ప్రధాని వద్దకు



తీసుకువెళ్లి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని అన్నా అదేవిధంగా పార్లమెంటులో దేశ ప్రధాని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్లమెంటు స్థాపింపచేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలని విన్నవించడం జరిగిందని అన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయించి బీసీల ఆకాంక్షలను గౌరవించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్, మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ములుగులో అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**- 18 కళాశాలతో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన - శ్రీశ్రీశ్రీ దేవేశ మిశ్రా గురుస్వామి కరకమలముల చేత**

**- హాజరైన ములుగు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీమతి ఎస్ వి పి సూర్య చంద్ర కళ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో రామాలయ ప్రాంగణంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, ఆదిమధ్యాంతరహుడు, సహస్ర కోటి సూర్యకాంతి తేజోమయుడు, శబరిగిరి నివాసుడు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి కి మహా దివ్య పడిపూజ, నవ విధ అభిషేకములు,18 కలశాల మహా పడి పూజోత్సవ కార్యక్రమం ఆదివారం ఆరుద్ర నక్షత్రమందు అంగరంగ వైభవంగా అయ్యప్ప భక్తమండలి ములుగు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీశ్రీశ్రీ దేవేశ మిశ్రా గురు స్వామి కరకమలాల చేత అవిఘ్నంగా నిర్వహించారు. ఈరోజు కార్యక్రమము ఉదయం 8.30 గంటలకు మాల ధారణ అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన ములుగు పట్టణ ప్రధాన రహదారి, ప్రధాన వీధుల వెంబడి అంగరంగ వైభవంగా 150 మంది స్వాములతో ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం మహా పడిపూజ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీమతి ఎస్ వి పి సూర్య చంద్ర కళ పూజలో పాల్గొన్నారు . ములుగులోని అశేష భక్త జనానికి శ్రీ అయ్యప్ప స్వామి మహా అన్న ప్రసాదమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నైవేద్యం స్వీకరించారు, ఈ మహా పడిపూజోత్సవ కార్యక్రమం 18వ పడి రుద్రోజు ఆనందాచారి గురు స్వామి కర్త గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి మాల ధారణ అయ్యప్ప స్వాములు, పుర ప్రజలు, హిందూ హిందూ బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు అయ్యారని అయ్యప్ప భక్త మండలి తెలిపింది. అయ్యప్ప పడిపూజ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి గురుస్వామి, ఉపాధ్యక్షుడు శిలమంతుల విఘ్నేశ్వర చారి గురుస్వామి, బోడ కుమారస్వామి, దాసరి రమేష్ స్వామి, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గురు స్వామి, దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి స్వామి, కోశాధికారి రుద్రోజు ఆనందాచారి గురుస్వామి,



ఏరువా పాపిరెడ్డి స్వామి, కార్యదర్శులు రాకేష్ రెడ్డి స్వామి, కొండి రవీందర్ స్వామి, మేకల మహేందర్ స్వామి, కలశాల ఇన్చార్జిలు పిట్టల భద్రయ్య గురు స్వామి, కొత్తపల్లి బాబురావు గురుస్వామి, ఆడెపు రాజు స్వామి, చింటూ స్వామి, కాసర్ల సంతోష్ స్వామి, బానోతు నితిన్ స్వామి, నగర సంకీర్తన గోరంట్ల శ్రీనివాస్ గురు స్వామి, వెల్లండి కిరణ్ గురుస్వామి, మూడు రాజు స్వామి, ఒల్లెపు శ్రీను స్వామి, మీడియా ఇంచార్జ్ నేతావత్ సుధాకర్ గురుస్వామి, సంగ రంజిత్ కుమార్ స్వామి, అరవాన్న ప్రసాదం భక్తుల సురేందర్ గురు స్వామి, భిక్ష ఇన్చార్జులు రుద్రారపు నరేష్ స్వామి, వైనాల ప్రణయ్ స్వామి, వైనాల క్రాంతి స్వామి, నక్క రవితేజ స్వామి, యాసం శంకరయ్య స్వామి, చిట్యాల మహేష్ స్వామి, మండపాల ఇన్చార్జులు కాగితపు చందర్ గురు స్వామి, రేసోజు శ్రీనివాసాచారి స్వామి, మియాపూర్ సంపత్ స్వామి, ఎర్రోజు రవీంద్ర చారి స్వామి, బాలాజీ హేమంత్ చారి స్వామి, ప్రచార కార్యదర్శులు కొమురవెల్లి సతీష్ స్వామి, బాణాల రాజ్ కుమార్ స్వామి, ఆవుల ప్రశాంత్ స్వామి, టెంటు, జెండాల ఇన్చార్జిలు సంగ క్రాంతి స్వామి, నడికట్టు సుధాకర్ స్వామి, నక్క రవి స్వామి, నక్క కిరణ్ స్వామి, రాంబాబు స్వామి, అశోక్ స్వామి, కుంజ శ్రీను స్వామి, లింగాల శ్రీను గురు స్వామి, కడివెండి వీరాచారి స్వామి.



## ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**- సూదన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కోడేపాక పద్మ బాబు**

**హసన్ పర్తి, డిసెంబర్07(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధిలోని సూదన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే. అభివృద్ధి చేసి చూపిస్తానని కోడేపాక పద్మ బాబు హామీ ఇచ్చారు.ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలలో భాగంగా సుదనపల్లి గ్రామం కు ఎస్సీ మహిళకు రిజర్వుడు కావడంతో సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో ఉన్నాని అన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని వివరించారు. గ్రామానికి అవసరమైన మంచి పనులు చేసేందుకు కృషిచేస్తానని,నిరంతరంగాఅందుబాటులో ఉంటానని తెలిపారు.గ్రామంలో మంచి నీటి సమస్యతో పాటు అన్ని మౌళిక వసతులు కల్పిస్తానని పేర్కొన్నారు.గత పది ఏళ్ళగా తన భర్త బాబు పంచాయతీ వార్డు సభ్యులుగా పని చేసి, గ్రామాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తన భర్త అందించిన స్ఫూర్తితో ప్రస్తుతం సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేసే,తనను గ్రామ ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.



## ప్రజల సమస్యలు పరిష్కారనికి సిపిఎం బలపర్చిన అభ్యర్థిని గెలిపించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**

**పాలకుర్తి డిసెంబర్ 07/ ప్రజా జ్యోతి /** ప్రజల సమస్యలు పరిష్కారానికి సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య తెలిపారు. ఆది వారం మండలంలోని గూడూరు గ్రామ సిపిఎం ముఖ్య కార్యకర్తల సమా వేశానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య అధ్యక్షతన నిర్వ హించిన సమావేశం లో రాపర్తి సోమయ్య పాల్గొని మాట్లా డుతూ సమాజంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం బల పరిచిన అభ్యర్థులను గెలిపించాలని,2004 నాటి కేంద్ర ప్రభుత్వ హాయంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం , సమా చార హక్కు చట్టం 2005 తేవడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైంది అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలకే పరిమితం అవు తున్నాయి తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు కార్మికులు, రైతులు, విద్యార్థి, యువజన, గిరిజన మహిళ హక్కులు కోసం నిరంతరం పోరాడు తున్నది సిపిఎం ఒకటేనని స్పష్టం వారు చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కా రానికి ఎర్రజెండ విధానము మాత్రమే సరియైన మార్గ మని అందుకోసం మండ లంలోని వివిధ గ్రామాలలో సిపిఎం బలపరిచిన సర్పంచ్ , వార్డు సభ్యులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, గడ్డి సమ్మయ్య, బెల్లి విజయ, పనికెర భాస్కర్, నాయిని శ్రీను, పనికరా రాజు, నక్క రవి తదితరులు పాల్గొన్నారు.ద



## పిడిఎస్ బియ్యం పట్టివేత

**దామెర,డిసెంబర్07,(ప్రజాజ్యోతి):**టాస్క్ఫోర్స్ అధికారులు విశ్వసనీయ సమాచారంపై దాడులు నిర్వహించి దామెర మండలంలోని రాజరాజేశ్వరి రైస్ మిల్ నుంచి భారీగా ప్రభుత్వ పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన జులూరి అశోక్ (49) తన రైస్ మిల్లో సుమారు 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న ఈ బియ్యం మొత్తం విలువ రూ.75,000 గా అధికారులు అంచనా వేశారు.దాడిలో పట్టుబడిన బియ్యం, నిందితుడిని దామెర పోలీసులకి అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ చర్యల్లో టాస్క్ఫోర్స్ ఏసీపీ ఏ. మధుసూదన్, ఇన్స్పెక్టర్ జి. బాబులాల్, ఎఎస్ఐ కేసు సుధాకర్ మరియు టాస్క్ఫోర్స్ బృందం పాల్గొన్నారు.



# 2026 భద్రాద్రి రామయ్య కల్యాణనికి సిద్ధమావుతున్న తలంబ్రాలు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 7:**
2026 శ్రీరామనవమి ముత్యాల తలంబ్రాలు తయారీ కోసం రామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో భక్తమండలి వ్యవస్థాపకులు శ్రీరామదాసు తిరుపతి వారి సొంత క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పలుమార్లు పూజలు జరిపి సేంద్రియ పద్ధతిలో పండించిన వరి పంటను ఆదివారం కోయడం జరిగినది. ఈ వరి ధాన్యాన్ని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలలో ఉన్న రామ భక్తులకు పంపించి గోటితో ఒలిపించి తలంబ్రాలుగా తయారుచేసి భద్రాచలంలో శ్రీరామనవమి నాడు జరిగే రాములవారి కల్యాణంలో వినియోగిస్తామని ఈ సేవ చేసుకునే భాగ్యం మాకు రావడం పూర్వజన్మ సుకృతం అని రామదాసు తిరుపతి తెలిపారు. రవి




వెంకన్న ఈ మహా కార్యక్రమంలో శ్రీనివాస్ విస్సంపల్లి భారత బోళ్లరమక్క రజిత అంజన తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం వస్తున్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాధిక శ్రీనివాస్**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 7:**
గణపురంమేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి చెందాలని కటుకూరి రాధిక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యువతకు అవకాశాలు మహిళలకు భద్రత రైతులకు సాయం వృద్ధులకు ఆదరణ ప్రతి వర్గానికి చేయూత అందించే కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధి వారి ఏకైక ఎజెండాతో అభ్యర్థిగా బరిలో నిలిచానాని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చే పథకాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో ప్రతి ఇంటికి చేరేలా చూస్తామని వెల్లడించారు. పంచాయతీ నిధుల పారదర్శక వినియోగం గ్రామం యువతకు క్రీడ వేదికలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మహిళల కోసం ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించేలా అనేక అంశాలపై కేంద్రీకరించి పనిచేస్తానని తెలిపారు. గణపురం అభివృద్ధి కోసం వస్తున్న




ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధిక శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేయకుంటే ఇండ్లురావని బెదిరించడం కాంగ్రెన్ పార్టీ మూరత్వం

**- బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకుంటే ఇండ్లు రావని బెదిరించడం కాంగ్రెస్ పార్టీ మూర?త్వం. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వటం వారిబాధ్యత. వారి జేబులో నుండి వాళ్ల సొంత సొమ్ముతో ఇవ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు అందరికీ చెందటం ప్రజల హక్కుఅని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని భూటారం గ్రామంలో ప్రచారంకు వెళ్లిన సందరరేగా ప్రజలతో కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడారు. ఈ సందరరేగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ..ఎవరు కూడా బెదిరింపులకు భయపడకండి మీకుఅండగా




మేమున్నామని మీ ఓటు హక్కును మీరు సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయక పోతే ఇండ్లురావని అంటున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుతో వారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అందరికీ ఇవ్వడం రాష్ట్రప్రభుత్వంబాధ్యత. ప్రభుత్వ పథకాలు తీసుకోవడం, అడగడం ప్రజల హక్కు. దీన్ని ఆపే హక్కు ఎవరికి లేదు. ఒకవేళ ఎవరైనా ఇండ్లు వచ్చిన వారికి ఇండ్లు రాకుండా చేస్తే..మీకు అండగా మేముంటామని, అవసరమైతే ఎక్కడైనా మాట్లాడేందుకు నేను వస్తానని, నేను మీతోనే ఉంటానని లక్ష్మణ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

**ధర్మసాగర్, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):**
ధర్మసాగర్ మండలంలోని ఉనికిచెర్ల గ్రామ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న లోయలో పడడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న యువకునికి తీవ్రగాయాలయ్యాయి. మృతుడు ధర్మసాగర్ గ్రామానికి చెందిన ల్యాగ యోగేశ్వర్(21)గా గుర్తించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మసాగర్ గ్రామానికి చెందిన ల్యాగ యోగేశ్వర్ తన స్నేహితుడైన నిఖిల్ తో కలిసి



తెల్లవారుజామున 12గంటల 30నిమిషాల సమయంలో బైక్ పై ధర్మసాగర్ నుండి హన్మకొండకు వెల్తుండగా ఉనికిచెర్ల గ్రామ సమీపంలో బైక్ అదుపు తప్పి ప్రక్కన ఉన్న లోయలోకి పడింది. దీంతో ల్యాగ యోగేశ్వర్ స్పాట్ లోనే మృతి చెందాడు. నిఖిల్ కు తీవ్రగాయాలయ్యాయి. మృతుడి తండ్రి ల్యాగ రాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు తెలిపారు.

# కోటగుళ్లలో సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాజు ప్రత్యేక పూజలు

**గణపురం ప్రకజాజ్యోతి డిసెంబర్ 7:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద



కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం ఆరుద్ర నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ ఎ.నాగరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి అభిషేకం అర్చన నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఉన్నారు.

# ట్రెంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

**చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జిపిఓ మేకల రాజును జిల్లా అధ్యక్షులు భూక్య కన్న ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.**

**చెన్నారావుపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి) :** ట్రెంగా తెలంగాణ రెవెన్యూ



నాన్ గెజిటెడ్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయంలో అమీనాబాద్ జిపిఓగా విధులు నిర్వహిస్తున్న మేకల రాజును వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య కన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇంతకు ముందు ఈ పదవిలో పనిచేసిన మహ్మద్ ఆంజద్ ఖాన్ (చెన్నారావుపేట రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్) తన వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేసినందున ఆ స్థానంలో మేకల రాజుని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఈ సందరరేగా మేకల రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని నాకు ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. నా పదవి నిర్వహణలో ఎలాంటి ప్రబోవాలకు లొంగకుండా భయపడకుండా పనిచేస్తానని రాజు పేర్కొన్నారు.

# ఏకగ్రీవాలే కాంగ్రెస్ బలం విజయానికి నాంది

**-- ఎమ్మెల్యే నాగరాజు**

**హసన్‌పర్తి,డిసెంబర్07(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి మండలంలోని అర్వపల్లి, కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కావడం కాంగ్రెస్ పార్టీ విజయయాత్రకు తొలి సంకేతమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అంబాల ప్రభాకర్, దండ్రి సాంబయ్యలు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అందరూ ఒక్కటై ముందుకు సాగాలని, కాంగ్రెస్ కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో కృషి చేస్తే మండలం మొత్తం కాంగ్రెస్ అభ్యర్థులకే విజయతీరాలు కనబడతాయని అన్నారు. అలాగే హసన్‌పర్తి మండలంలోని అర్వపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఏంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రేగొండ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కట్టుబడి పని చేయాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 7 : రేగొండ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడ్డం విజయ సుధాకర్ ని భారీ మెజారిటీతో విజయం సాధించజేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు.గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలోనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుంది అని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేగొండ గ్రామం సహా భూపాలపల్లి నియోజకవర్గంలోని అనేక గ్రామాలు అభివృద్ధి లోపంతో నిలిచిపోయాయని విమర్శించారు.కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాల వ్యవధిలో గ్రామాలు మారుముఖం పట్టేలా పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామంలోని అన్ని వర్గాల నాయకులు, యువత, మహిళలు కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు%ాా% ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు.. ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం

**- కొత్త మండలం కొత్తపల్లిగోరిని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా**

**- గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



ప్రజాజ్యోతి కొత్తపల్లిగోరి డిసెంబర్ 7: కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు.. ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తగా ఏర్పాటైన మండలం కొత్తపల్లిగోరిని అన్ని విధాలా అభివృద్ధి చేసి, నియోజకవర్గంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.



# గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించండి

**- జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి,రామన్నగూడెం తండా, జూబ్లీనగర్ గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జీఎస్సార్- ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్న ఎమ్మెల్యే.**




ప్రజాజ్యోతి ఉమ్మడి రేగొండ డిసెంబర్ 7: గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు(ఆదివారం) భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మరియు రేగొండ మండలాల్లోని జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, రెండు మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం

**నేత్రపర్వంగా 18వ మెట్టు నారి కేల మహా దివ్య పడిపూజ**

**భారీగా తరలివచ్చిన భక్తజనం మహా పడిపూజ సందర్భంగా అన్న ప్రసాద వితరణ పూజల్లో పాల్గొన్న మండలి విపక్ష నేత సిరికొండ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**



గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 7: ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అనే శరణు ఘోషలతో గణపురం మండల కేంద్రం మార్మోగిపోయింది. ఆదివారంగణపురం మండల కేంద్రంలో శ్రీ శ్రీ పద్మనాభ గురుస్వామి చేతుల మీదుగా యామ సుధీర్ నారికేల గురు స్వామిలి18 వ మెట్టు నారి కేల మహా దివ్య పడిపూజ స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నేత్రపర్వంగా జరిగింది. మండలంలోని అయ్యప్ప మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నారికేల మహా దివ్య పడిపూజను తిలకించేందుకు వచ్చిన భక్తులతో పాఠశాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మహా దివ్య పడిపూజ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులు న ృత్యాలు చేస్తూ తన్మయత్వం పొందారు. పూజా కార్యక్రమాల్లో మండలి విపక్ష నేత సిరికొండ మధుసూదన చారి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు పాల్గొనగా కార్యక్రమ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫెయిర్ లో ప్రొబెల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**మొదటి తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థినిలు**



గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 7: గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ఉన్నత పాఠశాల విద్యార్థినిలు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పి వైశాలి పి దీక్ష సీనియర్ విభాగంలో మొదటి బహుమతిని బి రుతిక చౌహాన్, ఈ సాన్విత లుత ృతీయ బహుమతిని గెలుచుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన విద్యార్థినిలకు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి విద్యార్థినిలను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష? గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినిలు సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం వల్ల శాస్త్రీయ దృష్టి కోణం పెరుగుతుందని ప్రయోగాలు చేయడం ద్వారా ప్రాక్టికల్ పరిజ్ఞానం పెరుగుతుందని కొత్త ఆలోచనలు అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి వేదికగా నిలుస్తుందని అన్నారు పోటీ భావన ఆత్మవిశ్వాసం పెరుగుతాయని శాస్త్రం పై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు గెలుపొందిన విద్యార్థినిలను పాఠశాల కరస్పాండెంట్ పబ్బ శివశంకర్ గౌడ్ పాఠశాల డైరెక్టర్లు ల్యాదల్లయాదగిరి గౌడ్ సుంకరి జగన్ రెడ్డి లు అభినందించారు.

# ఆదరించి సర్పంచ్ గా గెలిపించండి

**బస్వారాజుపల్లి గ్రామాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**

**కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చింతకుంట్ల సునీత శ్రీనివాస్**



గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 7: ఆదరించి సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ బలపరిచిన బస్వరాజపల్లి సర్పంచ్ అభ్యర్థి చింతకుంట్ల సునీత శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన సర్పంచ్ గా ఆశీర్వదించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం అన్ని కాలనీలకు తాగునీటి సౌకర్యం మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని వారికి సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది

**ఓటరు గా నమోదు అయిన ప్రతీ ఒక్కరు ఓటు వేయాలి**

**పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల విధులు నిర్వహించనున్న ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండవ, మూడవ విడతలుగా జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంబందించిన పోలింగ్ లో ఆయా మండలాల్లో ఓటరుగా నమోదై, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు తాము ఓటరుగా నమోదైన సంబంధిత మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివ ృద్ధి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. మొదటి విడత పోలింగ్ వారికి డిసెంబర్ 9 న, రెండవ విడత పోలింగ్ వారికి డిసెంబర్ 12 న , మూడోవ విడత పోలింగ్ వారికి డిసెంబర్ 15 న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహిస్తారన్నారు. అన్ని మండలాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడినట్లు, ఓటర్ల జాబితా, వార్డు నంబర్ వివరాలు తెలియజేసేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తెలియజేశారు. మొదటి విడత ఎన్నికలు జరిగే చిల్పూర్ ఎంపీడీవో ఆఫీస్, ఘన్పూర్ రైతు వేదిక, జాఫర్గడ్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్, లింగాల ఘనపూర్ లోని ఎంపీడీఓ ఆఫీస్, రఘునాథపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోస్టల్ బ్యాలట్ ని వినియోగించుకోవచ్చన్నారు. ఈ సదుపాయం వినియోగించుకోవడానికి ఉద్యోగులు తమ ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీతో పాటు వోటర్ ఐడీ జిరాక్స్ లేదా ఏదైనా ఒక గుర్తింపు కార్డును జతచేసి సంబంధిత ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ధ ృవీకరణ అనంతరం వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తారని, ఓటు వేసిన తరువాత బ్యాలెట్ను నిర్దేశించిన కవర్లో ఉంచి, అక్కడ ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సుల్లో వేయాల్సిందిగా సూచించారు.



## మహిళ మెడలోని గొలుసు దొంగతనానికి యత్నం

**వరంగల్ సిటీ, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):**నగరంలోని 34వ డివిజన్ శివనగర్ ప్రాంతంలో చైన్ స్నాచింగ్ యత్నం జరిగింది. ఆదివారం శివనగర్ రామాలయం వెనుక ఉన్న వెంకట పద్మావతి అపార్ట్మెంట్ ముందు గుర్తు తెలియని ఆగంతకుడు ఓ మహిళ మెడలోని గొలుసు దొంగతనానికి ప్రయత్నించాడు. ఆ మహిళపై దాడి చేయడానికి ప్రయత్నించగా మహిళ చాకచక్యంగా అతడి బారి నుంచి తప్పించుకుని ప్రాణాపాయం నుంచి బయటపడింది. సంఘటనపై బాధితురాలు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా సిఐ బొల్లం రమేష్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితురాలు తెలిపిన వివరాల ఆధారంగా పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తూ దొంగను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.



## ఖద్దరు చొక్కా.. వెనుక కన్నీటి కష్టాలు

**ఖానాపూర్/డిసెంబర్ 7 : (ప్రజా జ్యోతి):**

ఖానాపూర్ మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి మొదలైంది. మండలంలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న అభ్యర్థులకు ఆర్థిక భారం, పెను సవాలుగా మారింది. ఎన్నికలలో పోటీ చేసేందుకు తమకున్న ఆస్తులను, బంగారం కుదువ పెట్టి మరి లక్షల్లో ఖర్చు పెట్టేందుకు సిద్ధమయ్యారు. పంచాయతీ పోరులో గెలిస్తే సరి, ఓటమిపాలైతే పరిస్థితి ఏంటని పల్లెల్లో చర్చించుకుంటున్నారు. గెలిస్తే ఖద్దరే కాదు.. ఓడితే కన్నీటి కష్టం కూడా ఉంటుందని అంటున్నారు. అభ్యర్థులు ఆచితూచి అడుగు వేయండని, సలహా ఇస్తున్నారు.




# అక్రమ కట్టడాలకు అధికారులే సాక్ష్యం

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో నడి ఒడ్డున ఎర్ర చెరువు కాలువలను కబ్జా చేస్తున్న అధికారుల ద ృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సంబంధిత అధికారుల ద ృష్టికి వెళ్లిన ఎందుకు చర్యలు తీసుకుంటలేరని అక్రమంగా నిర్మాణం చేస్తున్న దానికి నాలా కన్వర్షన్ ఉందా లేదా రైతులకు ఎర్ర చెరువు కాల్వ నీరు అందకుండా అడ్డు కట్ట వేసిన వారిపై చర్యలకు ఎందుకు వెనుకాడుతున్నారని వర్ష కాలం రాగానే కాల్వలు గుర్తుకు వస్తాయా అప్పటి వరకు పట్టించుకోరా అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు.






## ఆర్.ఎస్.ఎస్ జేష్ఠ కార్యకర్త రేవాజీ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**వరంగల్ సిటీ, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని డాక్టర్స్ కాలనీకి చెందిన ఆర్.ఎస్.ఎస్ జేష్ఠ కార్యకర్త రేవాజీ(రేవా కోటేశ్వరరావు) ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రేవాజీ నివాసానికి విచ్చేసి రేవాజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బండి సంజయ్ వెంట బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఉన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) తొలి తరం స్వయం సేవక్ అయిన రేవాజీ లేరనే వార్త చాల బాధించింది. సంఘ్ విస్తరణ కోసం గత 65 సంవత్సరాలుగా ఎనలేని కృషి చేసారు. స్థానిక మహబూబియా హైస్కూల్లో హిందీ పండిట్ గా పనిచేస్తూ వరంగల్ డాక్టర్స్ కాలనీలో స్థిరపడ్డారు. మొదట్లో సూర్యాపేటలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా పనిచేశారు. ఆ తర్వాత వరంగల్ జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యవాహ గా, బౌద్ధిక్ ప్రముఖ్ గా, విభాగ్ కార్యవాహగా, విభాగ్ సంఘచాలక్ గా, ప్రాంత సహ కార్యవాహగా, ప్రాంత కార్యకారిణి సభ్యులుగా పనిచేశారు. ప్రతి శనివారం సాయంత్రం పాఠశాల నుండి నేరుగా గ్రామాలకు పర్యటనకు వెళ్లి అక్కడి శాఖల్లో పాల్గొని తిరిగి సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చేవారు. 1975లో ఇందిర ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆయన వరంగల్ జిల్లాలో అజ్ఞాతంలో ఉండి పలు ఉద్యమాలను నిర్వహించారు. అదేవిధంగా వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో జరిగిన రామ జన్మభూమి ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారని అన్నారు. బండి సంజయ్ వెంట వరంగల్ నగరానికి చెందిన బిజెపి నాయకులు పలువురు ఉన్నారు.



## మేడారం జాతర బందోబస్త్ కు వచ్చే సిబ్బందికి తగిన వసతులు కల్పించాలి

**- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మహా జాతర సందర్భంగా బందోబస్తు కోసం వచ్చేటు వంటి అధికారులు,సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి వెంగళాపూర్ నుండి మొదలుకొని బయ్యక్కపేట వరకు,అదేవిధంగా మేడారంలో వసతుల కోసం నిర్దేశించిన ప్రదేశాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఆయా ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లపై సమీక్ష చేస్తూ మేడారం మహాజాతర బందోబస్తు కోసం వచ్చే అధికారులు,సిబ్బందికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా వసతులు ఏర్పాట్లు చేయాలని,తద్వారా వారు నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని తెలిపారు. జాతర ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం అధికారులతో కలిసి ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న రహదారి పనులను,అలాగే గుడిలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఓఎస్డీ శివం ఉపాధ్యాయ, ములుగు డిఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్,ఆర్ఐలు స్వామి,వెంకటనారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# దొరకు బీసీ బిడ్డ మధ్య జరుగుతున్న యుద్ధం లో గుడ్ల శ్రీలత దేవేందర్ ని ఆశీర్వదించాలి

**కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలి**

**ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి**



**ఏటూర్ నాగారం డిసెంబర్ 07 ప్రజా జ్యోతి :** కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలినీ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి అన్నారు.రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %�д% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు 4వ వార్డ్ మెంబర్ చెన్నం లాలక్క గ్యాస్పొయ్యి గుర్తులకు ఓటేసి అధిక మెజారిటీ తో గెలిపించాలి అని 4 వ వార్డ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అదేవిధంగా గ్రామం లో అభివృద్ధి జరగాలంటే అధికారం లో వున్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిలను గెలిపించుకొవాల్సిన బాధ్యత మనందరిది అని తెలియజేస్తూ, గ్రామం లో గత పది సంవత్సరాలలో అధికారం లో ఉండి వార్డ్ మెంబర్ లనుండి మొదలుకొని సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, జడ్పీ చైర్మన్ లు, ఎమ్మెల్యే లు, ఎంపీ లు, జిల్లా కు ఇద్దరు ఇంచార్జి మినిస్టర్ లు ఉండి మన జిల్లా కు మన ఏటూరునాగారం గ్రామ ప్రజలు ఎం చేశారో చెప్పు ఓటు ను పార్టీ నాయకులు అభ్యర్థించాలి అదేవిధంగా స్థానిక నాయకులు అన్నా అంటే వెంట ఉండే నాయకులు బీసీ బిడ్డ శ్రీమతి గుడ్ల శ్రీలత %�д% దేవేందర్ కి ఒక్క అవకాశం ఇచ్చి ఏటూరునాగారం అభివృద్ధి లో భాగం అవ్వాలి అని పిలుపు నిచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఈ కార్యక్రమం లో.జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ, వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో నల్లబెల్లి మండలంలో 18 వార్డులు ఏకగ్రీవం

**ఎంపీడీవో జే శుభానివాస్**



**నల్లబెల్లి, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి):** ?నల్లబెల్లి మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాల పర్వం కొనసాగింది. మండలంలోని మొత్తం వార్డుల్లో 18 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) డా. జె. శుభానివాస్ తెలిపారు. ఆదివారం ప్రకటన ద్వారా ఆయన తెలిపిన వివరాల ప్రకారం.**ముఖ్య వివరాలు సర్పంచ్ పదవులు** :సర్పంచ్ పదవికి మొత్తం 29 గ్రామపంచాయతీలకు 172 నామినేషన్లు దాఖలు కాగా, ఉపసంహరణ గడువు ముగిసేనాటికి 82 నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో సర్పంచ్ పదవికి తుదిగా 90 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.**వార్డుల వివరాలు** :మండలంలోని మొత్తం 252 వార్డులు ఉండగా, వీటిలో 18 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.?పోటీలో ఉన్న అభ్యర్థులు ఏకగ్రీవం కాని మిగిలిన వార్డుల్లో మొత్తం 546 మంది అభ్యర్థులుపోటీలోతమఅదృష్టాన్నిపరీక్షించుకోనున్నారు.**ఏకగ్రీవమైన గ్రామాలు**:?10 వార్డులు మూడు చెక్కలపల్లి గ్రామంలో అత్యధికంగా 10 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.?8 వార్డులు: రామతీర్థం, గుండ్లపహాడ్, బజ్జితండా, కొండాపూర్, నల్లబెల్లి గ్రామాల్లో కలిపి మరో 8 వార్డులు ఏకగ్రీవమైనట్లు ఎంపీడీవో డా. జె. శుభానివాస్ వివరించారు.?దీంతో, పోలింగ్ జరగనున్న వార్డుల సంఖ్య తగ్గింది, ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# వెంకటేశ్వరపల్లి సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోఆదివారంసర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గద్దల రామచంద్రు ఉంగరం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించి, సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు పిలుపు ఇచ్చినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు, గ్రామ పార్టీ ఇంచార్జి సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, వార్డ్ మెంబర్ అభ్యర్థులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధురాలికి నిత్యసరాల పంపిణీ



**వరంగల్ సిటీ, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):** సనాతన హిందూ సేవా సమితి నుండి 136 వ సేవా కార్యక్రమంలో భాగంగా ఏ ఆధారం లేక ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వరంగల్ కరీమాబాద్ కు చెందిన వృద్ధురాలు బత్తిని సరోజన కు రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు అంచూరి వేణుగోపాల్, గ్రూప్ సభ్యులు బదుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి కార్తీక్, మేరుగుకరుణాకర్,డిడ్డి మోహన్, ఆవునూరి నాగరాజు,ఆకుతోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం

**స్టేట్ లెవల్ కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్‌షిప్%-- %2025 లో ట్రోఫీ ని గెలుచుకున్న విద్యార్థులు**



**టేకుమట్ల డిసెంబర్ 7 ప్రజాజ్యోతి న్యూస్** :టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వేములవాడలో వీర కుంపు అకాడమీ నిర్వహించిన స్టేట్ లెవల్ కుంగ్ ఫూ %�д% కరాటే ఛాంపియన్‌షిప్ 2025 లో పాల్గొని అదుతే ప్రతిభ చూపి జూనియర్ చాంపియన్‌షిప్ ట్రోఫీని గెలుచుకున్నారు. అని శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ మియాపురం హరీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చూపిన క్రమశిక్షణ, ధైర్యం,నైపుణ్యం మరియుఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల కృషి, ట్రైనర్ల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈవిజయానికిప్రధానకారణమయ్యాయి. ఈమార్షల్‌ఆర్ట్స్‌పిల్లలలోస్వీయరక్షణనైపుణ్యం,శారీరకదృఢత్వం,మానసికధైర్యంపెంచుతాయి. కరాటే,కుంగ్ ఫూసాధన ద్వారా పిల్లల్లో క్రమశిక్షణ,ఫోకస్, ఆత్మస్థైర్యం బలపడతాయి. పిల్లలను ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తులుగా మార్చే అత్యుత్తమ మార్గాల్లో ఇదిఒకటి అని అన్నారు.అనంతరం విద్యార్థులను అభినందించిన స్కూల్ మేనేజ్‌మెంట్,భవిష్యత్తులో కూడా పిల్లలు ఇలాంటి విజయాలు సాధించాలని అన్నారు.

# ఘనంగా ఉచిత మహిళా వైద్య శిబిరం

**వరంగల్ సిటీ, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని 80 ఫీట్ల రోడ్డులో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి స్థాపించిన 'వీ కేర్ సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్' అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మహిళల కొరకు ప్రత్యేక ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఆర్ విజయ హాజరై రిబ్బను కట్ చేసి వైద్య శిబిరంను ప్రారంభించారు. శిబిరంలో సుమారు రెండు వందల మహిళలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం డా. విజయ మాట్లాడుతూ కుటుంబ నిర్వహణలో మహిళ తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా కీలక భూమిక నిర్వహిస్తున్నదని, అలాంటి మహిళల ఆరోగ్యం మెరుగుపడేందుకు ఎంతో ఉపయోగపడే ప్రత్యేక ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్న డా.హరి రమాదేవి కి, 'వీ కేర్ సొసైటీ ఫర్ సోషల్ సర్వీసెస్' సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. వైద్య శిబిర నిర్వాహకురాలు డా.హరి రమాదేవి మాట్లాడుతూ "తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో" అని 2009 నవంబర్ 29 నుండి డిసెంబర్ 09వ తేదీ వరకు కేసిఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని, అందువల్ల అంతటి చారిత్రాత్మక సంఘటనను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ కర్తవ్యమని, ఆ స్ఫూర్తితోనే 'దీక్షా దివస్' లో భాగంగా ప్రత్యేక ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర సాధన తరువాత మహిళల సంక్షేమానికి కేసిఆర్ కిట్టు లాంటి ఎన్నో అద్భుతమైన పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి మహిళలకు అండగా నిలిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేసిఆర్ పైనున్న కోపంతో కేసిఆర్ కిట్టు మొత్తాన్ని రద్దు చేయడం అత్యంత దారుణమని, కేసిఆర్ మీద కోపముంటే ఇందిరమ్మ పేరుతో నైనా కిట్టును మహిళలకందించాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో డా.హరి రమాదేవి, డా.విజయలతో పాటు డా.భాగ్యలక్ష్మి, డా.మాధవి, డా.పద్మ, డా.సాయి శ్రీనిధి, వైద్య విద్యార్థులు డా.సుమశ్రీ, డా.నిఖిత, బి ఆర్ ఎస్ నాయకులు పుట్ట రాధిక, డా.రజిత, కవిత, దేవి మరియు 'వీ కేర్ సొసైటీ ఫర్ సోషల్ సర్వీసెస్' సంస్థ అధ్యక్షుడు హరి రమేష్ బాబు, సభ్యులు గుళ్ళపల్లి సంధ్యారాణి, డా.ఎర్ల ప్రభాకర్, తరుణ్ తేజ, రాగుల సురేష్, ఆసుపత్రి సిబ్బంది సతీష్, మౌనిక, ఉమ తదితరులు పాల్గొన్నారు.



# మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన - గండ్ర సత్తన్న**



**పలమెల డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి పుష్పలత లు శనివారం రోజున భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్తన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్తన్న మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరా?కర్ ఆధ్వర్యంలో పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి మరియు బిఆర్ఎస్ పార్టీ పలిమెల మాజీ సర్పంచ్ జవ్వాజి పుష్పలత లను పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మహదేవ్పూర్ మండల సీనియర్ నాయకులు కటకం అశోక్, పలిమెల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెర రాజేందర్ మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది, అభివృద్ధి చేసే బాధ్యత నాది

**ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు రాష్ట్రంలో అందించిన ఘనత కాంగ్రెస్‌ది**

**నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**రాయపర్తి డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపించడం ప్రజల బాధ్యత, ఆయా గ్రామాలను అభివ ృద్ధి చేయడం తన బాధ్యతగా చేయడం జరుగుతుందని తెలిసిన గ్రామాలలో అభివ ృద్ధి చేయడం తన వంతు బాధ్యత అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొలను పెల్లి, ఆరెగూడెం ,కేశవాపురం ఎర్రకుంట తండా ,జింకురామ్ తండా, కొండూరు గన్నారం తిరుమలాయ పెల్లి పెల్లి , తేటై కుంట తండా, జతురంతండ, రాగన్న గూడెం, గణేష్ కుంట తండా, మహబూబ్నగర్ గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డుసభ్యుల విజయం కోసం ఆమె ఎన్నికల ప్రచారం ఓనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసినా అభివ ృద్ధి శూన్యమన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న కాలంలోనే అర్హులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఆరోగ్యశ్రీ సేవలు లభించయానితిరిగి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3,500 చొప్పున పట్టిస్తున్నామన్నారు అలాగే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందచేయడం జరుగుతుందని తెలిపారు నియోజకవర్గంలో ఇప్పటివరకు రెండు వేల కోట్ల రూపాయలకు అభివ ృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం.నియోజకవర్గంలో ఇప్పటివరకు 2000 కోట్ల రూపాయలతో అభివ ృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు దండుగా అన్న వ్యవసాయాన్ని పండుగ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికలలో నిలిచిన నిలిచిన అభ్యర్థుల వివరాలు వంగాల ఎల్లమ్మ, రాజేశ్వర్ రావు ,జి.సుధాకర్, గూగులోత్ సునీత , రాయిని యాకన్న, రఘు, మహేందర్ రెడ్డి, తదితరు లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు హామ్యా నాయక్, వివిధ గ్రామాల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**రాయపర్తి డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ కి బిగ్ షాకు తగిలింది. ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాగన్నగూడెం గ్రామంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన బలగని పెద్ద బిక్షపతి, బలగని సంపత్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ కంది ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ బాలగొని రాజమ్మ కుమార స్వామి , గ్రామ పార్టీ అధ్యక్షులు సరికొండ రాజి రెడ్డిముఖ్య నాయకులు, సూధం రజిత మహేందర్,రెంటాల రాజురెడ్డి, సుదం కిషన్ సరికొండ యకూబ్ రెడ్డి, బాలగాని రాంబాబు, కోల యాకయ్య, పూలుగు మధుకర్ రెడ్డి, బాలగోని బిక్షపతి, బొల్లెపల్లి యాదగిరి , బాలగాని శ్రీను, పోగులకొండ మల్లయ్య, కొండ యాకయ్య, గోపు ఆగయ్య పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నేతవత్ రాజు



**రాయపర్తి, డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జితురాం తండ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగాగుగులోత్సతీష్,వినీత్కుమార్,గణేష్,రాజేందర్,శ్రీకాంత్,వికాస్,దేవేందర్,మహేష్,ప్రవీణ్,సతీష్,సాయి,శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ స్వప్న విజయ్,గుగులోత్ రవి,నేతావత్ వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా ఓటేయ్యాలి

**డబ్బు,మద్యానికి లొంగొద్దు.**

**ఆర్టీఐ నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్,కుమార్ యాదవ్**

**ప్రజాజ్యోతి-మల్హర్ రావు, (డిసెంబర్ 07):** ప్రజాస్వామ్యంలోఎవరు,ఎవరికైనా ఓటు వేసే హక్కు ఉందని,గ్రామాల్లో



నివసించే వారు అలాంటి ఓటును ఓ మంచి నాయకులకు వేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందుతాయని,ఓటును డబ్బుకు అమ్ముకోకుండా నిజాయితీగా వేసి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని యైనైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ లు పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం దారి తప్పిందని,ఎన్నికల్లో గెలవాలన్నా ఉద్దేశంతో మంచిని మరిచి ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేం దుకు ఇప్పటి నుంచే పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు.ఇలాంటి అంశాలపై అధికారులు ఓటర్లను చైతన్య పర్చి నోటుకు ఓటును అమ్ముకుంటే జరిగే పరిణామాలపై ఓటర్లకు వివరిస్తే మంచి నాయకునికి ఓటు వేసే అవకాశం ఉందన్నారు.ఆ దిశగా అధికారులు యువతకు అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకొస్తే భావితరాలకు మార్గం చూపిన వారుగా నిలిచిపోతారన్నారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని.ఓటు మనతో పాటు మన గ్రామాన్ని అభివ ృద్ధి చేసే ఒక వజ్రాయుధం లాంటిదన్నారు.

# ప్రలోభాలు ఒత్తిళ్లపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ

**మండలంలో రెండు షిఫ్టుల్లో**

**ఫ్లయింగ్ స్క్వాడ్ బృందల మొహరింపు**

**నల్లబెల్లి ఎస్సై వడిచర్ల గోవర్ధన్**

**నల్లబెల్లి, డిసెంబర్ 7(ప్రజాజ్యోతి):** ఎన్నికల సందర్భంగా ఏవైనా ప్రలోభాలు, ఒత్తిళ్లు లేదా అవకతవకలు గమనించిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్‌ను సమాచారం ఇవ్వాలని ఆదివారం నల్లబెల్లి ఎస్సై వడిచర్ల గోవర్ధన్ ప్రజలను కోరారు. మండల పరిధిలో రెండు షిఫ్టుల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బ ృందాలను మోహరించినట్లు ఆయన తెలిపారు.ఉదయం 7 నుంచి సాయంత్రం 7 గంటల వరకు పనిచేసే తొలి బ ృందంలో బీ. చందనా (9014868431), ప్రభాకర్ (9441627795), మోహన్ (9502403455), సదానందం (7995494285) ఉంటారని వివరించారు. సాయంత్రం 7 నుంచి మరుసటి రోజు ఉదయం 7 గంటల వరకు సేవలందించే రెండో బ ృందంలో దేవేందర్ రెడ్డి (8142390146), ఆరోగ్యం (7893625190), వినయ్ (7702233376), జి. వినయ్ (9949493207) విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు.ప్రజల సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు.



# మొదలైన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం

- గ్రామాలు మారాలంటే మార్గం ఒక్కటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- ప్రతి గ్రామంలో ప్రచారంతో ఓరెత్తిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి ఘనంగా స్వాగతం





**పరకాల, డిసెంబర్ 07, (ప్రజా జ్యోతి):**
ఆదివారం పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి, అలియాబాద్,పోచారం, వేల్లంపల్లి, హైబోతుపల్లి, వెంకటాపురం, లక్ష్మీపురం, పైడిపల్లి, నాగారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు నకై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. అంతకముందు గ్రామాల్లోని ప్రజలు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, డీజే లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివ ృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క ృషి చేస్తోందని, గ్రామాల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు.



## జీలుగులలో జోరుగా దూసుకెళ్తున్న ఉంగరం గుర్తు

**నిరాజనం పడుతున్న ఓటర్ మహాశయులు**



**ఎల్కతుర్తి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**
ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తు విపరీతమైన ఊపునందుకుంది సర్పంచ్ అభ్యర్థి గనే బోయిన స ృజన రాజు యాదవ్ గ్రామంలో విస్త ృతంగా చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది కాలినడకన ప్రతి ఇంటిని సందర్శించిన స ృజన రాజు యాదవ్ కు గ్రామస్తులు నిరాజనం పలుకుతున్నారు అభ్యర్థి స ృజన రాజు యాదవ్ మాట్లాడుతూ,గ్రామం అభివ ృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఉంగరం గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నన్ను విజేతగా నిలబెట్టండి అని కోరారు. గ్రామ అభివ ృద్ధికై గ్రామ రహదారుల అభివ ృద్ధి మురికివాడల పరిశుభ్రత కాలువల పూర్తిస్థాయి శుద్ధికరణ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా వ్యవస్థ గ్రామాన్ని సస్య శ్యామలంగా మార్చే కార్యక్రమాలు ఇలా అనేక ప్రజల సమస్యలను అర్థం చేసుకొని ముందుకు సాగుతూ పలు సమస్యల పరిష్కారంలో ప్రజా సేవలో ప్రజల కొరకు ప్రజలకు అనునిత్యం క ృషి చేస్తాను మీ కష్టనష్టాల్లో పాలుపంచుకొని మీ కుటుంబ సభ్యుడిగా ఉంటాను. ప్రతి ఇంటికి అభివ ృద్ధి కల్పించాలని దానికోసం క ృషి చేస్తానని హామీలు ఇచ్చారు. ఒక్క అవకాశం ఇస్తే జిలుగుల గ్రామాన్ని మరింత అభివ ృద్ధి దిశగా తీసుకెళ్తాను అని సర్పంచ్ అభ్యర్థి స ృజన రాజు యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్, మాజీ సర్పంచ్ చల్ల మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తంగెళ్ల ప్రవీణ్ కుమార్, రావుల రమేష్, రావుల గుండయ్య, మిరియాల పాపిరెడ్డి, కుక్కల ఎర్రయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గంపేటలో కాంగ్రెస్ కు షాక్

**బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ యువ నాయకులు డా. పురాణం వివేక్**

**గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా దామెర మండలం దుర్గంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది.ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు డా.పురాణం వివేక్ ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. పార్టీపై నమ్మకంతో చేరిన వారికి కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గండు రాము, బిఆర్ఎస్ నాయకులు మోతే శ్రీనివాస్, ఆత్మకూరు మండల యువ నాయకులు నత్తి లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## చెస్ దిగ్గజం, గ్రాండ్ మాస్టర్ అర్జున్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాసరావు**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):**
జేరుసలేం మాస్టర్స్ చెస్ చాంపియన్షిప్ టైటిల్ సాధించిన హనుమకొండ వాసి, చెస్ దిగ్గజం, జీఎం ఇరిగేసి అర్జున్ ను నేటీ యువ క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-17 బాలబాలికల చెస్ టోర్నీ ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ఈవీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హనుమకొండ నగరానికి చెందిన చెస్ దిగ్గజం అర్జున్ అతి చిన్న వయస్సులోనే జీఎం అర్హత సాధించడంతో పాటు అంతర్జాతీయ వేదికల్లో సత్తాచాటి ఓరుగల్లు కీర్తి, ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేయడం అభినందనీయమని కొనియాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిపలుకుతుందన్నారు. నేటి యువత సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా వారి మనస్సును చదువులతో పాటు క్రీడల వైపు మళ్లించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై ఉందన్నారు. క్రీడా పోటీల నిర్వహణ కార్యదర్శి కన్నా మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ఒక్క రోజు పాటు నిర్వహించిన చెస్ టోర్నీలో 60మంది ఇబాలబాలికల పాల్గొనడం జరిగిందన్నారు. ఇక్కడ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల మూడో వారంలో హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అండర్-17 బాలబాలికల బెస్ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందరరేగా అతిథులు, నిర్వహకులు విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిటర్లు డి. ప్రేమ్సాగర్, డి. వైశాలి, రజనీకాంత్, సీ నియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన స్వఛ్ విద్యాలయ పాఠశాలలను అభినందించినా

### మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ





**చెన్నారావుపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి) :** జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించిన స్టేట్ లెవల్ కు స్వఛ్ విద్యాలయ పాఠశాలలు ఎనిమిది ఎంపికయ్యాయి. అందులో మన చెన్నారావుపేట మండలం నుండి రెండు పాఠశాలలు అమృతండా ప్రాథమిక పాఠశాల మరియు కేజీవివి పాఠశాలలు స్టేట్ లెవల్ కు ఎంపిక కావడం జరిగింది. అందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బానోతు వెంకన్న,మిట్టపల్లి జ్యోతి లను ఎంఈఓ బైరి సరళ అభినందించారు. ఎంఈఓమాట్లాడుతూ... ఈ స్వఛ్ విద్యాలయ అనేది భారత ప్రభుత్వం చేపట్టిన ఒకే ఒక కార్యక్రమం. దీని ముఖ్య ఉద్దేశ్యం దేశంలోని అన్ని పాఠశాలలో పరిశుభ్రత,మంచిపారిశుద్ధ్య సౌకర్యాలు,మరుగుదొడ్లు,స్వఛమైన త్రాగునీరు,చేతులు కడుక్కోవడం నకు ఏర్పాటు చేసిన సింకులుతద్వారా ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన వాతావరణం ను సృష్టించి విద్యార్థులలో పరిశుభ్రమైన అలవాట్లను పెంపొందించడం ఇది స్వఛ్ భారత్ అభియాన్ లో భాగం దీనిలో పాఠశాలలకు రేటింగ్ ఇచ్చి ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. స్వఛ్ ఎవం హరిత విద్యాలయ పేరుతో పాఠశాలకు రేటింగ్ ఇచ్చి ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రోత్సహించడం. దీని నినాదం పెహలే సపాయి,పిర్ పదాయి అనగా ముందు శుభ్రత,తర్వాత చదువు అనిఅర్థం. ఈకార్యక్రమంలోపాఠశాలవిద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజం ను పరిశుభ్రత లో భాగస్వామ్యులను చేస్తుంది. ఈ స్వఛ్ విద్యాలయ కార్యక్రమం దేశ వ్యాప్తంగా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహద పడుతుందని ఎంఈఓ బైరి సరళ తెలిపారు.

## చలో ఓ సి వరంగల్ సింహ గర్జన బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ

### ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి



**నర్సంపేట డిసెంబర్ 7(ప్రజా జ్యోతి:** నర్సంపేట పట్టణ రెడ్డి శుభకార్య ప్రాంగణం కార్యాలయంలో 7 డిసెంబర్ 2025 ఆదివారం రోజున ఓసి సింహ గర్జన సభ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి కంది గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఓ సీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పాల్గొని చలో వరంగల్ ఓసి సింహ గర్జన బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ రెడ్డి వైశ్య బ్రాహ్మణ మార్వాడి కమ్మ వెలుమా కులస్తుల ఓసి ల బీద బడుగు వర్గాల ప్రజలకి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రాష్ట్రస్థాయి ఓసి ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండాలి విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలి . ఈ డబ్ల్యూ ఎస్ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ చారి కి ఆదయపరిమితి ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలి . ఓసి విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 నుండి 70 కి తగ్గించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకములు ఓసి ఈడబ్ల్యూఎస్ వర్గాలకు వర్తింపచేయాలి ఓసి జనాభా ప్రతిపాదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి అని పలు డిమాండ్లు ప్రభుత్వానికి ప్రకటిస్తూ 11 జనవరి2026 ఆదివారం సాయంత్రం 03:00 గంటలకి ఓసి కుల బాంధవులు లక్ష మందితో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానం హనుమకొండ యందు చలో వరంగల్ ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ఓసీ కుల బాంధవులు పురుషులు మహిళలు పలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఓసి కుల బాంధవులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకుబ్ రెడ్డి నల్ల మనోహర్ రెడ్డి ఎర్ర జగన్ మోహన్ రెడ్డి నడిపెల్లి వెంకటేశ్వర్లు రావు వద్దే చిరంజీవి దుబ్బ శ్రీనివాస్ గుప్తా శింగిరికొండ మాధవ శంకర్ గుప్త మేడవరపు కమలాకర్ రావు ముదుంబై మాధవాచార్యులు చకిలం కృష?మూర్తి గుప్తా దుబ్బ రమేష్ గుప్తా బండారుపల్లి చెంచారావు పల్లె శ్రీనివాస్ రెడ్డి దోమ కుంట్ల ప్రకాష్ మద్దెన పెల్లి ఉపేందర్ గుప్త శింగిరికొండ రవీందర్ గుప్తా బొమ్మన పెల్లి కేశవరెడ్డి మోతే సంపత్ రెడ్డి బొద్దిరెడ్డి నరసింహారెడ్డి బత్తుల శ్రీనివాస్ రెడ్డి జంగా తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజా సేవకై కర్రే లక్ష్మి బిక్షపతి కత్తెర గుర్తుపై ఓటు వేయండి

### భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నద్దునూరి జ్యోతి



**ఎల్కతుర్తి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):** పరిపాలనలో నిస్వార్ధంగా నిజాయితీగా నిష్ప క్షపాతంగా గ్రామ పరిపాలనను అందించే వారిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని నద్దునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కర్రే లక్ష్మి బిక్షపతి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరినారు యువ మహిళ దళిత బహుజన ముద్దుబిడ్డ రైతు కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళల హక్కుల కొరకు నిలిచి పోరాడుతున్న కుటుంబం నుండి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్ష్మి బిక్షపతి కత్తెర గుర్తుపై ఓటు వేసి నిస్వార్ధ ప్రజాసేవకురాలని గెలిపించాలని గోపాల్పూర్ గ్రామంలో ప్రతి ఓటర్ ను కలిసి మహిళా సభ్యులతో పాటు ఇంటింటికి తిరిగి అభ్యర్థించడం జరిగినది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రజాస్వామ్యం కూని చేయబడి ధనస్వామ్యంగా ఎన్నికలు కొనసాగుతున్నాయని డబ్బుతో ఓట్లను కొనే సంస్కృతికి వ్యతిరేకంగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్న కర్రె లక్ష్మి బిక్షపతి కత్తెర గుర్తుపై అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని నద్దు నూరి జ్యోతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కర్రే లక్ష్మి ఎల్కతుర్తి మండల కార్యదర్శి రాజుకుమార్, సంధ్య, ధన, సౌందర్య, సారమ్మ, శిరీష, లక్ష్మి, స్వీటీ, బుచ్చమ్మ, ఉష, ఉమా, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్‌లోనూ బెల్ట్ షాపుల హవా

### ధర్మసాగర్ మండలంలో కొనసాగుతున్న అక్రమ మద్యం విక్రయాలు

**ధర్మసాగర్, డిసెంబర్07 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పటికీ బెల్ట్ షాపుల హవా ఆగడంలేదు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం అమ్మకాలు, రవాణాపై కఠిన ఆంక్షలు అమలులో ఉన్నా, వైన్స్ యజమానులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజూ వైన్స్ నుంచి బెల్ట్ షాపులకు బీర్లు, మద్యం బాటిళ్లు సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. కొన్ని ప్రాంతాల్లో రహస్యంగా దుకాణాలు ఏర్పాటు చేసి అర్ధరాత్రి వరకు విక్రయాలు కొనసాగిస్తున్నారని సమాచారం. ఎలక్షన్ కోడ్ సమయంలో మద్యం పంపిణీ పూర్తిగా నిషేధమని స్పష్టమైన నిబంధనలు ఉన్నా, వాటిని అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం దుర్వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందని, ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికల ప్రక్రియకు ఇది తీవ్ర భంగం కలిగిస్తోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అక్రమ బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యం సరఫరాకు పాల్పడుతున్న వైన్స్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి అక్రమ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే ఎన్నికల కోడ్ కాగితాలకే పరిమితం అవుతోందన్న విమర్శలు మరింత తీవ్రం కావడం ఖాయమని విమర్శిస్తున్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై పీవోలకు శిక్షణ కార్యక్రమం




**హనుమకొండ డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లాలోని మొదటి విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో ప్రొసీడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఆయా మండలాల్లో నిర్వహించారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ లోని రైతు వేదికలో, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో, కమలాపూర్ మండలంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలోని మూడు మండలాల్లోఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ సీల్ చేసే విధానం, ఓటింగ్ ప్రారంభానికి ముందు, కౌంటింగ్ పూర్తయ్యాక సీల్ చేసే విధానం, కౌంటింగ్ సమయంలో వ్యాలీడ్, ఇన్ వ్యాలీడ్ ఓట్లను ఎలా గుర్తించాలనే అనే అంశాలపై మాస్టర్ ట్రైనర్లు ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలతో రూపొందించిన కరదీపికను ప్రిసైడింగ్ అధికారులకు అందజేశారు. ఆయా మండలాలల్లో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్ అధికారులకు అదే మండలంలోని గ్రామపంచాయతీలకు పదో తేదీన కేటాయించబడతారని, అదేరోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామగ్రితో సంబంధిత గ్రామపంచాయతీలకు వెళ్తారని శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. 11వ తేదీన ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్, మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమయ్యే కౌంటింగ్ నిర్వహణ, సర్పంచ్, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ ఫలితాలు, రిసెప్షన్ సెంటర్లో ఎన్నికల సామగ్రి అందజేసే వరకూ విధులు, బాధ్యతలను ప్రిసైడింగ్ అధికారులకు తెలియజేశారు. ఈ సందరరేగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ ఎంపీడీవోలు వీరేశం, విజయ్ కుమార్, బాబు, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామన్న, పృధ్వి, శివకోటి, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరరావు,నవీన్, బ్రహ్మాచారి , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అలియాబాద్ అభివృద్ధి కోసం సనత్

**-సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు కోరుకుంటున్న వ్యక్తి.**

**-కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి -అలియాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సనత్**



**పరకాల, డిసెంబర్ 07, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని అలియాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సనత్ పటేల్ ప్రజల అభివ ృద్ధినే ఏకైక లక్ష్యంగా తీసుకుని ఓటర్లను ఆశీర్వదించాలని కోరారు. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు తమ అభ్యున్నతిని ద ృష్టిలో ఉంచుకుని ఒక అవకాశాన్ని ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వార్డ్ సమస్యల పరిష్కారమే తన ప్రథమ ధ్యేయమని, అవినీతి%--%బేధభావాలకు తావులేకుండా ప్రతి క్షణం గ్రామ ప్రజల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని సనత్ స్పష్టం చేశారు. "మాట ఇచ్చిన వాడిని%లా% మాట నిలబెట్టుకునేవాడిని. మీ నమ్మకానికి తగిన విధంగా పని చేస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ అభివ ృద్ధికోసం ప్రజల నమ్మకమే తన శక్తి , ఆశయాలసాకారమేతనలక్ష్యమనిసనత్ పేర్కొన్నారు. అలియాబాద్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సనత్ పటేల్ ప్రజల మద్దతు కోరుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారాన్ని వేగవంతం చేశారు.

# పారమిత హెరిటేజ్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** పారమిత హెరిటేజ్ పాఠశాలలో "చార్వి " పేరిట ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకస్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో " చార్వి" అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చార్వి అనే అంశం ఆధారంగా జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే న ృత్యాలు, హ ృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రక ృతిమాత గొప్పతనాన్ని గురించి ప్రదర్శింపబడిన న ృత్యం, రైతుల యొక్క క ృషి, మానవ జీవితంలో ప్రక ృతి,భూమాత యొక్క గొప్పతనం, మానవులు ప్రక ృతి, ప్రక ృతిలోని జీవులతో మమేకమై, ప్రకృతిని మిగతా జీవించడమే గురించి ప్రదర్శింపబడిన న ృత్యాలు నిసర్గ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మరియు విద్యార్థుల క ృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన జీవితంలో ఆనందాన్ని నింపుకుంటూ మన జీవన ప్రయాణాన్ని అందంగా, సుందరంగా మలచుకోవాలని తెలియజేశారు. ఈ వార్షికోత్సవ వేడుక విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని స ృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసింది. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీక ృష?, సమన్వయ కర్తలు రవీంద్ర పాత్రో, భవానీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల వారి తల్లిదండ్రులు , వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# విషపు ఆహారం తిని 76గొర్రెలు మ ృతి

**- 10 లక్షల వరకు నష్టపోయిన గొర్ల కాపరులు**




**మల్యాల, డిసెంబర్ 6,ప్రజా జ్యోతి:** విషపు ఆహారం తిని దాదాపు 76 పైగా గొర్రెలు మ ృతి చెందిన ఘటన మండలంలోని రామన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల మండలం లోని రామన్నపేట గ్రామానికి చెందిన తడుక గంగన్న గొర్రెలు,దండిక మల్లేశం గొర్ల కాపరుల గొర్రెలను నూక పెల్లి గ్రామ శివారులోని ఓ రైస్ మిల్ ప్రాంత పొలంలో మేపుతున్నారు.ఆ ప్రాంతంలో ముక్కిపోయిన బియ్యము పడి ఉండగా అవి బుక్కిన గొర్రెలు అత్వస్థకు గురయ్యాయి. గొర్ల కాపరు గమనించి పశువైద్యాధికారిని సంప్రదించగా విషపు ఆహారం తినడం వలన ఇలా జరిగిందని తెలిపాడు. చికిత్స అందించే లోపే శనివారం రాత్రి తడక గంగన్న 50 గొర్రెలు దండిక 26 గొర్రెలు పైగా మ ృతి చెందినట్లు బాధితులు తెలిపారు. దాదాపు 10 లక్షల వరకు పైగా10 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు గొర్రెల కాపరులు తెలిపారు. అనుకోని సంఘటన వలన గొర్లు చనిపోవడంతో తాము ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తిన్నామని, ప్రభుత్వం ఆదుకోవాలని గొర్ల కాపరులు వేడుకుంటున్నారు.

**- గొర్ల కాపరులను ఆదుకుంటాం**

**గొర్ల కాపరులను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం:**

రామన్నపేట గ్రామానికి చెందిన తాడుక గంగన్న,దండిక మల్లేశం గొర్ల కాపరులకు చెందిన 76 గొర్రెలు విషపు ఆహారం తిని మ ృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గొర్ల కాపరుల కుటుంబాలను పరామర్శించారు. ఇట్టి విషయాన్ని ప్రభుత్వ ద ృష్టికి తీసుకువెళ్లి ఆర్థికంగా వారిని ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు.

# జనమిత్ర యూత్ కమిటీ ఎన్నిక



**ధర్మసాగర్, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జనమిత్ర యూత్ కమిటీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. కాలనీ అభివ ృద్ధి, యువత ఉపాధి అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. యూత్ ఎన్నికల ప్రక్రియలో అన్ని వర్గాల యువకులు చురుకుగా పాల్గొనగా, పారదర్శకంగా ఓటింగ్ నిర్వహించి అధ్యక్షునిగా నక్క అరుణ్ కుమార్, ఉపాధ్యక్షునిగా సోంపెల్లి అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ పదాధికారులను కాలనీ పెద్దలు, యువకులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ బాధ్యతలు స్వీకరిస్తూ, కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలిసి పనిచేస్తామని, యువతను సంఘటితంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేస్తామని అధ్యక్షుడు నక్క అరుణ్ కుమార్ ప్రకటించారు. శుభ్రతా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, విద్యా అవగాహన సదస్సులు, క్రీడా పోటీలు నిర్వహించే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల సందర్భంగా కాలనీలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. యువత ఐక్యత, సామాజిక చైతన్యానికి ప్రతీకగా జనమిత్ర యూత్ కమిటీ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కాలనీ వాసులు ఆకాంక్షించారు.

## ఎన్నికల భద్రత కోసం పోలీసులు అప్రమత్తం

**మెట్‌పల్లి, డిసెంబర్ 7, ప్రజా జ్యోతి:** గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ ఫోర్స్‌తో కలిసి పోలీసులు విస్తృత ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. వెల్లుల్ల, జగ్గాసాగర్ వంటి కీలక గ్రామాల్లో పరిస్థితులను పరిశీలిస్తూ ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా పోలీస్ సిబ్బంది పర్యటించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అనిల్ కుమార్ తెలిపారు. ప్రజలు నిర్మలమైన, స్వేచ్ఛాయుత ఎన్నికలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ అనిల్ కుమార్, పట్టణ ఎస్ఐ కిరణ్ కుమార్ గౌడ్, రాజు నాయక్, ఇబ్రహీంపట్నం ఎస్సై, మల్లాపూర్ ఎస్ఐ రాజు తో పాటు సర్కిల్‌కు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

## వలాపూర్ ప్రగతి మా లక్ష్యం

## బిఆర్ఎస్ అభ్యర్థి శోభ వెంకటస్వామి

**వీణవంక, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** వలాపూర్ గ్రామాన్ని మరింత అభివ ృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రజల ఆశీస్సులు తనకు బలమని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జీడీ శోభ వెంకటస్వామి అన్నారు. ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటిని ప్రభుత్వం దాకా తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తానని అన్నారు.గ్రామంలో ప్రాథమిక వసతుల బలోపేతమే తమ ప్రధాన లక్ష్యమని జీడీ శోభ తెలిపారు. శు ద్ధి నీటి సరఫరా విస్తరణ, చెరువు అభివ ృద్ధి, రైతులకు పూర్తి సహకారం,రహదారులు%--%డ్రైనేజ్%--%వీధి దీపాల సౌకర్యాల పెంపు, గ్రామంలో శాంతి భద్రతలు, మహిళా శక్తికరణ, స్వయం ఉపాధి అవకాశాలు, యువతకు ఉద్యోగావకాశాల కల్పన, వ ృద్ధులు%--%వికలాంగులకు మరింత ఆదరణ వంటి కార్యక్రమాలు చేపడతామని మాట్లాడారు.ప్రతి ఇంటి సంక్షేమమే తన సంకల్పం అన్నారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత" అని ఈసందర్భంగా తెలిపారు.